1 B-అప్పారావు B-Appaio

1960

71



వాహినీ
వారి

రాజమకుటం

నిర్మాత · దర్శకుడు
బి. యన్. రెడ్డి

రాజమకుటం

నిర్వాహకులు

కథ - సంభాషణలు	....	D. V. నరసరాజు B. A.
సినిమా రూపకం	....	B. N. రెడ్డి, పద్మరాజు, B.S. రామయ్య
పాటలు	....	దేవులపల్లి కృష్ణశాస్త్రి, కొసరాజు, నాగరాజు
సంగీత దర్శకుడు	....	M. వేణు
కళాదర్శకులు	....	A.K. శేఖర్, వాలి
మేకప్	....	హరిపాదచంద్ర, పీతాంబరం, భక్తవత్సలం, మూర్తి
సెట్టింగ్సు	....	C. కుప్పుస్వామి, K. శ్రీనివాసన్, నీలకంఠన్
పెయింటింగ్సు	....	K. S. N. మూర్తి, R. జయరామరెడ్డి
నృత్యదర్శకులు	....	పసుమర్తి కృష్ణమూర్తి, V. J. శర్మ
స్టంటు డైరెక్టర్సు	....	స్టంటుసోము, సారంగన్
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫి	....	B.N. కొండారెడ్డి
డైరెక్టర్ ఆఫ్ ఆడియోగ్రఫి	....	A. క్రిష్ణన్ B. A.
రికార్డింగు, రీరికార్డింగు	....	K. విశ్వనాథ్ B. Sc.
సహాయదర్శకులు	....	A. K ప్రసాద్, K. C. క్రిష్ణమూర్తి
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్	....	వేణునాథ్
ఆఫీసు మేనేజరు	....	R. కృష్ణమూర్తి
ప్రొసెసింగ్	....	S. రంగనాథన్ (Vijaya Laboratory)
చీఫ్ ఎలక్ట్రిషియన్	....	M. శంకరనారాయణన్
స్టూడియో ప్రోగ్రామ్సు	....	C. S. ప్రకాష్, G. సుందరం
కెమెరా అసిస్టెంట్సు	....	D. V. రాజారాం, E. V. రాజన్
సౌండు	....	G. R. దేవరాజన్, U. V. నరశింహన్ L. C. & S. E.

దుస్తులు: నారాయణమూర్తి, మోల్డింగు: M. గోపాలపిళ్లె, ఎడిటింగ్: వాసు, మణి
ఆర్టు: B. N. క్రిష్ణ, ఎడిటింగ్: రాజామణి, ప్రొడక్షన్: P.S.C. నాగయ్య

మేకప్	....	వెంకటరత్నం, ముత్తు
దుస్తులు	....	పూర్ణ, సత్యం, కమల
నిర్మాణము	....	విజయ వాహినిస్టుడియోలు

Recorded on WESTREX Sound System

రా జ మ కు టం
కథా సం గ్ర హ ము

ఉద్యానవనంలో వసంతోత్సవాలు తిలకిస్తుండగా గాంధార మహారాజును ఎవరో హత్య చేశారు.

తండ్రిదారుణ మరణవార్త గురుకులంలో విద్యాభ్యాసము చేస్తున్న రాకుమారుడు ప్రతాపునకు చేరింది. అతడు వెంటనే రాజధానికి బయలుదేరాడు.

ప్రతాపుని పినతండ్రియైన సేనాపతి ప్రచండుడు రాజ హత్యానేరం క్రింద కొంతమందిని బంధించి చెరసాలలో వుంచాడు.

ప్రతాపుడు రాజధానికి వస్తుంటే దోవలో కొందరు విద్రోహులు అతని మీద హత్యాప్రయత్నం చేశారు. ప్రతాపుడు వారినందరినీ సంహరించి తప్పించుకున్నాడు. అలసిపోయి దారి ప్రక్కనే పడివుంటే, మరునాడు వుదయం ప్రమీల అనే పడుచు అతనికి శైత్యోపచారాలు చేసి సేదదీర్చింది. కాని ప్రతాపుడు తాను రాకుమారుడనన్న సంగతి ఆమెకు చెప్పక ఎవరో 'పరదేశి'నని చెప్పాడు. ఆమె తన బండిలో అతన్ని రాజధానికి తీసుకువెళ్ళింది.

రాకుమారుడు రాచనగరుచేరాడు. భర్తృశోకార్తయైన రాణి కుమారుణ్ణి కావిలించుకుని విలపించింది. ప్రచండుడు బంధించివుంచినవారినందరినీవెంటనే వురితీయమని ప్రతాపుడు ఆవేశంలో ఆజ్ఞాపించాడు. ఆ ఆజ్ఞను ప్రచండుడు అమలు జరిపాడు. కొందరు అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. అందులో ప్రమీల అన్నగూడా వున్నాడు. తన అన్న ప్రాణాలు అన్యాయంగా బలిగొన్న రాకుమారుని రక్తం కళ్లజూస్తానని ప్రమీల ప్రతిజ్ఞ చేసింది.

ఆ రాత్రి రాకుమారుడు ప్రతాపునిపై మరొక హత్యా ప్రయత్నంజరిగింది. ప్రతాపుడు తప్పించుకొని హంతకుని పరిమార్చాడు. ఆ హంతకుడు ప్రాణాలు విడుస్తూ యీ హత్యలకన్నిటికీ కారకుడు ప్రచండుడని చెప్పాడు.

ప్రతాపుడు ఆవేశంతో వెంటనే కరవాలం చేతబట్టి ప్రచండుని మీదికి బయలుదేరాడు కాని అతని తల్లి అడ్డువచ్చి వుద్రేకాలకిది సమయము కాదని యుక్తితో పని సాధించాలని హితవు చెప్పింది. ప్రచండుని మించిన బలం సేకరించాలనీ, అంతకన్న ముఖ్యం, ప్రజాభిమానాన్ని సంపాయించాలని సలహా చెప్పింది. రహస్యంగా రాత్రివేళ, నగరు బయటికి పోవడానికి అతనికి ఒక రహస్యమార్గం చూపించింది.

తమ ఆత్మీయులను కోల్పోయిన కొందరు, ప్రమీలతో చేరి విప్లవసంఘం స్థాపించారు. వారిలో సూరసేనుడు ముఖ్యుడు. ఒక రాత్రి వారంతా మారువేషాలలో వెళ్ళి చెరసాలలోని ఖైదీలను విడిపించుకొని పారిపోయారు. సైనికులు వారిని వెంబడించారు. ప్రమీలగూడ ప్రమాదములో చిక్కుకుంటే, పరదేశి వేషంలో వున్న ప్రతాపుడు ఆ మెను రక్షించాడు. వారి అనురాగం మరింత బలపడింది. ప్రమీల తాను రాకుమారునిపై చేసిన ప్రతిజ్ఞ సంగతి పరదేశికి చెప్పింది. పరదేశి (ప్రతాపుడు) చిక్కులో పడ్డాడు. పరదేశిగానే నాటకం సాగించి, విప్లవ సంఘంలో చేరిపోయాడు. కాని కోడి కూసేసరికి రాచనగరానికి చేరుకున్నాడు.

ప్రతాపుని పట్టాభిషేకమనే మిషతో, ప్రచండుడు అతనికి విషప్రయోగము చేశాడు. ప్రతాపుడు చాకచక్యంతో విషం పారబోసి, విషం తాగినట్లు తత్ఫలితంగా పిచ్చి ఎక్కినట్లు నటించాడు. ప్రచండుడు అంతటితో తృప్తిపడి పూరుకున్నాడు.

కాని విద్రోహుల చర్యలు పెచ్చు పెరిగిపోతున్నవి. వారిని బంధించమని ప్రచండుడు అజ్ఞాపించాడు.

ప్రమీల ఆటవికుల వేషంలో రాచనగరు ప్రవేశించి ప్రతాపుని మీద హత్యా ప్రయత్నం చేసి, ప్రచండుని చేతిలో పట్టుపడింది. ప్రచండుడు ఆమె మీద అత్యాచారానికి తలపడితే, "నల్లత్రాచు" వేషంలో వచ్చి ప్రతాపుడు ఆమెను రక్షించి పంపించివేశాడు. నల్లత్రాచు అంటే ఎవరో మానవాతీత వ్యక్తిగా ప్రచండుని భయపెట్టాడు. ప్రచండుడు నల్లత్రాచును పరిమార్చడానికి పన్నాగాలు ప్రారంభించాడు.

ప్రమీలను రక్షించిన వీరాధివీరుడు నల్లత్రాచును విప్లవవీరులు తమ నాయకుడుగా ఎన్నుకున్నారు. దానికితోడు ప్రమీల అతనితో చనువుగా వుండడం సూరసేనునికి కన్నెర్ర అవుతుంది. తాను కన్నువేసిన ప్రమీలను పరదేశి చేజిక్కించుకున్నందుకు అతనిలో అసూయ రేకెత్తుతుంది.

నల్లత్రాచు నాయకత్వంలో విప్లవవీరులు సమావేశమైనప్పుడు ప్రచండుడు సైన్యంతో వారిమీద దాడిచేశాడు. కాని నల్లత్రాచు చేతిలో ప్రచండుడు తన్నులు తిని పరాభవంపొందాడు. ఆ పరాభవాన్ని భరించలేక ప్రచండుడు 'నల్ల త్రాచు'ను పట్టియిచ్చేవరకు ప్రజలను హింసించమనీ, గ్రామాలు తగల బెట్ట మనీ ఆజ్ఞాపించాడు.

దారుణ హింసా కాండ చెలరేగుతుంది. ఆ బాధలను భరించలేక కొందరు సూరసేనునిపైన తిరగబడతారు. అప్పటికే నల్లత్రాచుమీదఅసూయ పెంచుకొన్న సూరసేనుడు యీ అవకాశాన్ని వుపయోగికుంచుంటాడు. 'మీ బాధలన్నిటికీ కారకుడు నల్లత్రాచేనని, అతన్ని పటియిస్తే మీ కష్టాలు గట్టెక్కు తాయని వాళ్ళను నల్లత్రాచుమీదకి వుసిగొల్పుతాడు. కాని ప్రమీల అడ్డు వస్తుంది. పదిరోజులలో నల్లత్రాచు రాకుమారుని పరిమార్చగలడని శూరసేను నితో పందెం వేస్తుంది. నల్లత్రాచు ప్రమీల కోరిక నెరవేరుస్తానని మాట యిస్తాడు.

ప్రతాపుడు తాను కొన్నాళ్ళు రాకుమారుడుగా మరుగుపడి నల్లత్రాచు గానే బ్రతకడానికి నిశ్చయించుకుంటాడు. తల్లిపద్ద సెలవు తీసుకుంటాడు. నల్ల త్రాచు వేషంలో ప్రచండుని గదిలో ప్రవేశించి ప్రతాపుని ఎత్తుకుపోయి కాళీ మాతకు బలి యిస్తానని ప్రకటించి మాయమవుతాడు. గదిలోచూస్తే ప్రతాపుడు లేడు. ప్రతాపుడు నల్లత్రాచుకు బలి అయినాడని ప్రచండుడు నమ్మాడు. రాణిగూడ నమ్మినట్లు నటించింది.

అదే గడువులో ఆఖరిరాత్రి నల్లత్రాచు విఫలుడైనాడని, శూరసేనుడు ప్రమీలను వశపరచుకోబోయాడు. ప్రమీల పెనుగులాడింది. శూరసేనుడు ఆమెను బలవంతం చేస్తుండగా, పరదేశి వేషంలో ప్రతాపుడు వచ్చాడు. శూర

సేనునికి అతనికీ పోరాటం జరిగింది. శూరసేనుడు పరాజితుడై పారి పోయాడు.

నల్లత్రాచు ప్రతాపుని చంపేశాడని రాజధానిలో ప్రకటన విన్న ప్రజలు విజయోత్సాహంతో వచ్చి నల్లత్రాచుకు జేజేలు పలుకుతారు. ప్రమీల ఆనందా నికి అంతేలేదు.

పరాజయం పొందిన శూరసేనుడు విద్రోహానికి తలపడ్డాడు. నల్ల త్రాచును పట్టి యిస్తానని ప్రచండుని వెంట బెట్టుకొని వచ్చాడు. యీ వార్త ముందేవిన్న నల్లత్రాచు ఎత్తుకు పైఎత్తువేసి, శూరసేనుడే నల్లత్రాచని ప్రచం డుని నమ్మించాడు. ప్రచండుడు శూరసేనుడే నల్లత్రాచు అనుకొని అతన్ని పురితీశాడు.

నల్లత్రాచును వరిమార్చడంతో ప్రచండుడు సర్వం సాధించానను కున్నాడు. తన కుమారుడు భజరంగానికి పట్టాభిషేకం తలపెట్టాడు.

ప్రతాపుడు పెద్ద విప్లవ సైన్యాన్ని తయారుచేసి, మారువేషాలలో దాచ నగరులోనికి పంపించాడు. తాను ప్రమీలగూడా రహస్యంగా లోనికి ప్రవేశిం చారు. కాని ప్రతాపుడు తన తల్లితో మాట్లాడుతున్నప్పుడు అనుమానించిన ప్రచండుడు, ప్రతాపుని పట్టి బంధించాడు. ఎవరికి తెలియకుండా జలసమాధి చేసి అతన్ని పరిమార్చడానికి ఏర్పాట్లు చేశాడు.

ప్రచండునిచేతిలో చిక్కుబడిన ప్రతాపుడు ఏ మైనాడు ?

భజరంగానికి పట్టాభిషేకం ఏమైనది ?

తన కుమారుని విజయానికి వేయికళ్లతో ఎదురుచూస్తున్న రాణిగతి ఏమైనది ?

రక్తం వుడుకులెత్తించే రసవత్తర కథాంతం వెండి తెర మీద చూడండి ?



ప్రమీల

ఓ ఓ ఓ ....
ఏడనున్నాడో ఎక్కడున్నాడో నా చుక్కలరేడూ ॥ఏ
చూడచక్కని చుక్కలరేడూ
ఈడూ జోడూ కలిసినవాడూ ॥ఏ
గాలిరెక్కలా పక్షుల్లారా పాలవన్నెలా మబ్బుల్లారా
పక్షుల్లారా మబ్బుల్లారా
మనసు చూరగొని మాయమైన మక్కువరేడే
ఏడనున్నాడో ఎక్కడున్నాడో నా చుక్కలరేడూ
ఏడనున్నాడో ఎక్కడున్నాడో — హేయ్ ॥

ఓ ఓ ఓ ....
పొగడ పొన్నలా పువ్వులవీడా పూలవీటిలో తుమ్మెదున్నాడా
గున్నమామిడి కొమ్మలగూడా గూటిలోన గండు కోయిల లేడా
కోయిల లేడా — తుమ్మెదున్నాడా
కులుకూ బెళుకుగలా కోడెప్రాయపు కొంటెవాడే
ఏడనున్నాడో ఎక్కడున్నాడో నా చుక్కలరేడూ
ఏడనున్నాడో ఎక్కడున్నాడో
చూడచక్కని చుక్కలరేడూ ఈడూజోడూ కలసినవాడూ
ఎడనున్నాడో ఎక్కడున్నాడో —— హేయ్ ॥

గేయం : కొసరాజు

ప్రమీల

హేయ్ ....

ఏటివొడ్డునా మావూరూ ఎవరు లేరూ మావారూ
ఏరుదాటి మా వూరికి వస్తే
ఎనక్కిపోలేరు — ఇక ఎనక్కి పోలేరు ॥ఏ
ముసిముసి నవ్వుల మురిపిస్తా ముద్దుల వర్షం కురిపిస్తా
వన్నెల చిన్నెల మెరిపిస్తానురా
వస్తాదు మామా పుస్తీల మామా
నా వలపుల పంటను పండిస్తానురా — హేయ్ ॥ ॥ఏ
ఎక్కడెక్కడో చూడకుర ఈ చక్కని చుక్కను వీడకురా
రెక్కలు గట్టుక రివ్వున వాలితిరా
ఓ చక్కని మామా ఓ చిక్కని మామా
నీ టక్కరిచూపుల వల్లో చిక్కితిరా — హేయ్ ॥ఏ

గేయం : కొసరాజు

దర్బారు నృత్యం

జయ జయ మనోజ మంగళమూర్తి
శారదనీరద నిర్మల కర్తి ॥ జయ జయ

ప్రతాప్

హేయ్ .... తకిట తకిట ధిమి తబలా దగ్గా
అణిగిందిర తిక్క — భౌమని మొరిగిందిర కుక్క —
మొరిగిందిర కుక్క —
అరె దివాన ఖజాన బుల్ బుల్ రవాన

తకిట తకిట ధిమి తబలాడగ్గా

అణిగిందిర తిక్క — భౌమని మొరిగిందిర కుక్క .... హేయ్ ....

కారే రాజులు రాజ్యముల్ గలుగవే

పోరే రాజులు భూమిపై నిలిచిరే

పోగాలమున్ వచ్చినన్

పోతున్నవా డెవడు తిరిగి రాడే

వెంట పోతున్న వాడెవడు తెలుసుకోడే

మేడిపండు చూడ మేలిమైయుండు

తందాన తాన తాని తందాన

మేడిపండు చూడ మేలిమై యుండు

పొట్ట విప్పి చూడ పురుగులూ వుండె

తందాన తాన తాని తందాన

పోతున్నవాడెవడు తిరిగిరాడే

అదుగదుగో పులి దాని నెత్తినెక్కరా కాళి

బుస్ బుస్ బుసలు కొట్టెరా నాగు దాన్ని విసరికొట్టెరా డేగ

◆ ◆ ◆

పరమ శివుడు దొంగరా విషము మ్రింగలేదురా

పరమశివుడు దొంగరా విషము మ్రింగలేదురా

పాలుపోసి పెంచరా పాము కరచి తీరురా

పరమ శివుడు దొంగరా

తోకకు పెట్టిన నిప్పు అరె లంకకు తెచ్చెర ముప్పు

తోకకు నిప్పు లంకకు ముప్పు

నిప్పు ముప్పు నిప్పు ముప్పు

తనక దినధిం — హేయ్

గేయం ; కొసరాజు

భజరంగ - కోరస్

భజరంగ : రారండోయ్-రారండోయ్-రారండోయ్
ద్రోహుల్లార రారండోయ్-విద్రోహుల్లార రారండోయ్
కోరస్ : రారండోయ్ - రారండోయ్ - రారండోయ్

భజరంగ : కదనరంగమున కత్తులుదూసి కొదమ సింగముల కూలుస్తాం
మూలనున్న ముసలమ్మలనైనా ముక్కుపట్టుకొని ఈడుస్తాం
కదలిన - మెదలిన - అదరిన - బెదరిన
డొక్కలు చీలుస్తాం డోళ్లు కట్టిస్తాం చిక్కిన చంపేస్తాం
కోరస్ : రారండోయ్ - రారండోయ్
ద్రోహుల్లార రారండోయ్ - విద్రోహుల్లార రారండోయ్
రారండోయ్ - రారండోయ్ - రారండోయ్

భజరంగ : ఆడాళ్లైతే అంటం ముట్టం మొగవాళ్లైనా మారాం పెట్టం
ఎదురుగవచ్చిన ఏమీ చెయ్యం ఎందుకు ఊరక మాతో కయ్యం
వచ్చినట్టు మాముచ్చటతీర్చి వట్టిచేతులతో మా ముందుగరండి
కట్టివేశి మిము పట్టిస్తాం గారెలు బూరెలు పెట్టిస్తాం
కోరస్ ; రారండోయ్ - రారండోయ్ —
ద్రోహుల్లార రారండోయ్ - విద్రోహుల్లార రారండోయ్
రారండోయ్ - రారండోయ్ —

భజరంగ : వచ్చేటప్పుడు చెప్పివచ్చినాం వార ఫలాలు చూశివచ్చినాం
ఎండ నెత్తిన మాడుస్తున్నది తిండికి కడుపు ఏడుస్తున్నది
చరచర బిరబిర వరుసున వచ్చి వొంటిగ చేతులతో చిక్కండి
ఇంటికి పోతే రామండి తంటా బెట్టక రారండి
కోరస్ ; రారండోయ్ - రారండోయ్
ద్రోహుల్లార రారండోయ్ విద్రోహుల్లార రారండోయ్

గేయం : కొసరాజు

ప్రమీల

తింగన తింగన ఢిల్లా కొంగన్న ముక్కున జెల్లా
రంగు ఫిరాయించి భంగు బనాయించి
కొంగు తలాయించి దొంగదారి కొట్టె పిల్లా —
కత్తికన్న కన్ను వాడీ కాలే అగ్నికన్న వేడీ
కల్తీలేని టక్కులాడీ కావాలంటే నీకు జోడీ
కల్లబొల్లి పాడి కిల్లాడి ఆటాడి
వల్లో పట్టిందంటె కాలం మూడేరా నాకోడి ॥తింగన
తింగన తింగన ఢిల్లా కొంగన్న ముక్కున జెల్లా
రంగు ఫిరాయించి భంగు బనాయించి
కొంగు తలాయించి దొంగదారి కొట్టె పిల్లా
తింగన తింగన ఢిల్లా ॥తింగన

గేయం : నాగరాజు

ప్రమీల - ప్రతాప్

ప్రమీల : ఎందుండి వచ్చేవో ఏ దిక్కు పోయేవో
ఊరేది పేరేది ఓ చందమామా
నిను చూసి నీలికలువా పులకింప నేలా
ఊరేది పేరేది ఓ చందమామా

ప్రతాప్ : ఓ ఓ ఓ ....
జాబిల్లి నీలి కలువా విడరాని జంటా
ఊరేల పేరేలా ఓ కలువబాలా ఊగేటి తూగేటి ఓకలువబాలా

ప్రమీల : విరసిన రేకుల చెలువసురా కురిసే తేనెల కలువనురా
తరిపి వెన్నెలల దొర రారా మరుగేలనురా నెలరాజా
తెర తీయర చుక్కలరేడా రావోయి రావోయి ఓ చందమామా

ప్రతాప్ : పరువము లొలికే ఛిరిబోణీ స్వప్నసరసిలో సుమరాణీ
కాలనంతా వలపుల తూగే అలలై పులకింతలు రేగే
నీవాడనేగానా ఓ కలువబాలా —

ప్రమీల: తరుణమధుర మోహనా హిమకరా తరళయౌవనాంబురాశి కనరా
సురచిర మదనా నివాళి ఇదుగో
వలచిన నా హృదయమె గైకొన రారా ....

• • •

ప్రమీల ; నీదాననే గానా ఓ కలువరేడా —
ప్రతాప్ : నీవాడనే గానా ఓ కలువ బాలా —

గేయం : నాగరాజు

ప్రమీల

సడిసేయకో గాలి సడిసేయబోకే
బడలి ఒడిలో రాజు పవళించేనే
సడిసేయకే ....
రత్నపీఠికలేని రారాజు నా స్వామి
మణి కిరీటములేని మహారాజు గాకేమి
చిలిపి పరుగులమాని కొలిచిపోరాదే
సడిసేయకే ....
ఏటి గలగలలకే ఏగిసి లేచేనే
ఆకు కదిలికలకే అదరి చూసేనే
నిదుర చెదరిందంటే నేనూరుకోనే

సడిసేయకే —
పండు వెన్నెల నడిగి పాన్పు తేరాదే
నీడమబ్బులదాగు నిదుర తేరాదే
విరుల వీవెన పూని విసిరి పోరాదే
సడిసేయకే గాలి సడిసేయబోకే
బడలి ఒడిలో రాజు పవళించేనే
సడిసేయకో గాలి —

గేయం : కృష్ణశాస్త్రి

ప్రార్థన

అంబా జగదంబా కరుణాలయ భవానీ
విజయదాత్రి చరాచర విశ్వనేత్రి
అంజలిదే జననీ — దేవీ ....
కంజదళాక్షి కామితాదాయిని
కాళరాత్రి కరుణరస వాహిని
అంజలిదే జననీ — దేవీ
మగువవనీ నా మనసే నీదని
మమ్మేలుదువని వేడుకొంటిని
విజయసాధనకు వెడలిన నా ప్రియు
ప్రతిన ఫలింపగ పాలింపగదే
అంజలిదే జననీ — దేవీ ॥

గేయం : నాగరాజు

సిపాయి పాట

ఓ ఓ ఓ ....
వినరోరి నాతండ్రి విశదమ్ముగాను
హేయ్ .... కాంతపై ఆశ కనకంబుపై ఆశ
లేనివాడు ధరణి లేడురా
అసలు లేడురా - మొదలు లేడురా
హేయ్ ,... లంకలోవున్న రావణాసురుడు
సీతమ్మను చెర దెచ్చినాడురా
ఘోర రాక్షసుల నట్టనడుమ నశోక వనమున వుంచినాడురా
ఆ .... కాంతపైని ఆశ ....॥

కాంతపైని ఆశ కనకంబుపై ఆశ
లేనివాడు ధరణి లేడురా .... అసలు లేడురా మొదలు లేడురా ....
హా .... రామాయని సీత అడలుచు నుండ
ఆ రాముడప్పుడు హనుమంతు బంప
లంకలో జొరబడి లంఖిణిని జంపి జానకి తల్లికి ఆనవాలిచ్చె ....
అరె కొమ్మ కొమ్మకి దూకెరా చెట్టుకొమ్మలన్ని విరగగొట్టెరా
ఆ కోతివాణ్ణి పట్టుకొన్నరో .... తోకకు నిప్పె పెట్టారో ....
ఆ కోతివాణ్ణి పట్టుకున్నరో .... సై తోకకు నిప్పె పెట్టారో ....
వచనం : అప్పుడు హనుమంతుడు ఏం చేశాడయా అంటే
ఓహో....

కోటలన్ని కూల్చినాడురా .... సై పేటలన్ని కాల్చినాడురా .... సై
పేటలన్ని కాల్చినాడురా ....
కాళ్ళ క్రిందవేసి రాక్షసులందర్ని గబిగుబి గబిగుబి దంచినాడురా
రామ రామ పాహి కోదండ రామ పాహి
పట్టాభిరామ పాహి - పట్టాభిరామ పాహి ॥

గేయం : కొసరాజు

న టీ న టు లు

యన్. టి. రామారావు, రాజసులోచన, కన్నాంబ

గుమ్మడి, రాజనాల

పద్మనాభం	వంగర	శివరావు
డా॥ శివరామక్రిష్ణయ్య,	మోహన్‌దాస్,	సత్యనారాయణ
కోటేశ్వరరావు,	మాదవపెద్ది,	లక్ష్మినారాయణ
క్రిష్ణారావు,	బొడ్డపాటి	సత్యం
విశ్వనాధం,	చౌదరి,	విశ్వనాధరావు
రామచంద్రరావు,	కోలప్పన్,	కొల్లా సత్యం
క్రిష్ణమూర్తి,	స్టంటుసో[illegible]యు,	సారంగన్
రాజారావు,	జోసఫ్,క్కి	చాందిని
లీలాబాయ్,	సురభి కమల,	శాంత


మీర, రాజేశ్వరి, నాగు, మాధురి, విఠోబాయి, లక్ష్మి, శాంతి,
రాజ్యం, లీల, ఇంద్ర, కనకప్రభ,

నర్తకి ; లక్ష్మిరాజ్యం

నే ప థ్య గా య కు లు

ఘంటసాల,	పి. లీల
కృష్ణవేణి (జిక్కి)	సుశీల
మాధవపెద్ది,	మల్లిక్

శ్రీ సత్యనారాయణ ప్రింటింగు వర్క్సు, విజయవాడ-1.



శ్రీ గాయత్రి
ఫిలిమ్స్ వారి
మహత్తర పౌరాణిక చిత్రము
శ్రీ కృష్ణ-కుచేల
దర్శకత్వం: చిత్రపు నారాయణమూర్తి B.A.
త్వరలో వస్తున్నది.....